వరంగల్ వాయిస్
Evening Daily
సంపుటి : 04 | సంచిక : 135
పేజీలు : 08 | వెల: రూ.5/-
మంగళవారం
ఫిబ్రవరి 18, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net



6లో..

## విలువలకు ప్రతిరూపం.. డాక్టర్ కటకం నరేందర్..

- ఏపీఐ వరంగల్ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శిగా విశిష్ట సేవలు


8లో..

## సమస్యల పరిష్కారమే లక్ష్యం

- వారికి అండగా ఉంటాం
- దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- స్వగృహంలో ప్రజల నుంచి విజ్ఞప్తుల స్వీకరణ


2లో..

## వెట్టిచాకిరీ నిర్మూలనకు కృషి

- హనుమకొండ రెవెన్యూ ఆఫీసర్ వైవీ గణేష్
- పోస్టర్స్, కరపత్రాల ఆవిష్కరణ


8లో..

## ఖైదీల్లో సత్ప్రవర్తన తీసుకొస్తున్నాం..

- లాభాపేక్ష లేకుండా పెట్రోల్ పంపుల నిర్వహణ
- జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా
- మామునూరులో నూతన పెట్రోల్ బంక్ ప్రారంభం


8లో..

## తొమ్మిది నెలల్లోనే రేవంత్ పై వ్యతిరేకత

- బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్



- ఢిల్లీని వెనక్కి నెట్టిన నగరం
- జనసాంద్రతలో ముంబాయి తర్వాతి స్థానం
- దేశ రాజధానిది మూడో స్థానం
- పెరుగుతున్న అంతర్జాతీయ పెట్టుబడులు
- గ్రామీణ ప్రాంత ప్రజలూ నగరబాట

# సూపర్ సిటీ హైదరాబాద్

వివరాలు2లో..

విశ్వనగరంగా హైదరాబాద్ అభివృద్ధి చెందుతోంది. ప్రపంచ దేశాలు హైదరాబాద్ వైపే చూస్తున్నాయి. అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు నగరంలో పెట్టుబడులు పెడుతున్నాయి. దీంతో దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందినవారు హైదరాబాద్‌లో సెటిల్ అవుతున్నారు. నగరంలో మెరుగైన ఉపాధి అవకాశాలు ఉండటంతో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు కూడా నగరబాట పడుతున్నారు. దీంతో సిటీలో సెటిల్ అయ్యేవారి సంఖ్య నానాటికీ పెరుగుతోంది. అందుకు తగ్గట్టుగానే హైదరాబాద్ నగర జన సాంద్రత కూడా ఊహకు అందనంత వేగంగా పెరుగుతోంది. జన సాంద్రత విషయంలో తాజాగా దేశ రాజధాని ఢిల్లీని హైదరాబాద్ వెనక్కి నెట్టినట్లు తెలంగాణ స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్ (ఏటీఎల్ఏఎస్)-2024 నివేదిక గణాంకాలు వెల్లడించాయి. హైదరాబాద్ నగరంలో చదరపు కిలోమీటరుకు 18,161 మంది జన సాంద్రత ఉన్నట్లు గణాంకాల ద్వారా తెలిసింది. ఈ సంఖ్య దేశ రాజధాని ఢిల్లీ కంటే ఎక్కువ. ఢిల్లీలో చదరపు కిలోమీటరుకు 11,313 మాత్రమే ఉన్నట్లు పేర్కొంది. జన సాంద్రత విషయంలో ఇండియాలో ముంబై తొలి స్థానంలో ఉంది. అక్కడ చదరపు కిలోమీటరుకు 28,508 ఉన్నట్లు గణాంకాల ద్వారా వెల్లడైంది.

- వరంగల్ వాయిస్ ప్రతినిధి

